**యస్.నర్సింగ్ రావు,** ఐ.ఎ.యస్.
అధ్యక్షులు మరియు నిర్వాహక సంచాలకులు

ప్రభుత్వ సంస్థ

సింగరేణి భవన్, రెడ్ హిల్స్
పి.బి.నెం. 18, ఖైరతాబాద్ పి.ఒ.,
హైదరాబాద్ - 500004.
తేది : 23-12-2011

ప్రియమైన సహోద్యోగీ,

క్రిస్‌మస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగల సందర్భంగా మీకు మీ కుటుంబ సభ్యులకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను.

నూతన సంవత్సరం అంటే మన జీవితానికి మరో కొత్త కానుకలాంటిది. వ్యక్తి జీవితంలో కానుకలకు ఎంతో ప్రాధాన్యత వుంటుంది. ఎందుకంటే అవి ఒక నూతన ఉత్తేజాన్ని, ఆనందాన్ని కలుగ జేస్తాయి. జీవితం ఉత్సాహంగా, ఆనందంగా ఉన్నప్పుడే మనం అనుకున్నది సాధించగలం. రాబోయే 2012 సంవత్సరం మీ అందరి జీవితాలను మరింత ఆనందకరం చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

మన జీవితాలు, మన ఆనందం మన సింగరేణి సంస్థతో ముడిపడి వున్నాయన్నది వాస్తవం. అందుకే మనం మన ఆలోచనలు ఎల్లప్పుడు మన కుటుంబంతో పాటు సంస్థ నిరంతర పురోభివృద్ధి చుట్టూ తిరుగుతుంటాయి. ఇది వాస్తవమని మనం సాధిస్తున్న ఫలితాలు తెలుపుతున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న బొగ్గు అవసరాలను దృష్టిలో వుంచుకుని సంస్థ మరిన్ని ఉన్నత ఫలితాలను సాధించాల్సిన అవసరం వుంది. అందుకే మనమందరం దృఢ సంకల్పంతో నూతన ఉత్సాహంతో రాబోయే సంవత్సరంలో మరింత ముందుకు సాగేందుకు కృషిచేయాలని కోరుతున్నాను.

ఎందుకంటే 2011-12 సం॥ రానికి గాను డిసెంబరు వరకు ఉత్పత్తి లక్ష్యానికి సుమారు 3.7 మిలియన్ టన్నులు వెనుకబడివున్నాం. గత దశాబ్దన్నర కాలంగా నిరంతరాయంగా మనం సాధించి నూతన రికార్డులను నెలకొల్పుతూ మరింత ఉన్నత స్థాయికి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయత్నానికి ఎటువంటి అంతరాయం రాకూడదన్నదే నా తాపత్రయం.

ముఖ్యంగా మన సంస్థను, మన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను దృష్టిలో వుంచుకుని ఎన్నో నూతన పరిశ్రమలకు ప్రణాళికలు ప్రభుత్వపరంగా, ఇతర పారిశ్రామికరంగ పరంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఇవి కార్యరూపం దాల్చడానికి మనవంతు సహకారం అందించాల్సిన బాధ్యత మనపై వున్నది.

ఇందుకోసం సంస్థలో కూడా ఉత్పత్తిని పెంచడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, అధిక ఉత్పత్తి సామర్థ్యంగల యంత్రపరికరాలను వినియోగంలోకి తీసుకు రావటం జరిగింది. ఈ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించినప్పుడే మనం అనుకున్న ఫలితాలను, లక్ష్యాలను సాధించగలం. వీటిని పూర్తి స్థాయిలో వినియోగించి మంచి ఫలితాలను సాధించాలని కోరుతున్నాను.

రాబోయే మూడునెలలలో మనం వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి మరో నూతన రికార్డును నెలకొల్పాలని మరింత ఉత్సాహంతో పని చేయడానికి అవకాశాలు ఏర్పరచుకోవాలని కోరుతున్నాను.

మరోసారి మీకు, మీ కుటుంబ సభ్యులకు క్రిస్‌మస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను.

మీ భవదీయుడు

(యస్. నర్సింగ్ రావు)